# జిహేర్

## ఇచ్ఛాపురపు రామచంద్రం

కుర్రాళ్ళు...అహ...స్టూడెంట్లు...అహ.... రోమియోలు...ముగ్గురు నడుస్తున్నారు

జనమూ నడుస్తున్నారు. మాన్యులు కార్ల మీదా, సామాన్యులు కాళ్ళమీదా, మొత్తానికందరూ రోడ్డుమీద. రోడ్డునిండుగా ఉంది అందుకే.

నడుస్తూనే ఆలోచిస్తున్నారు ఆడపిల్లల తండ్రులు, అమ్మాయికి చెయ్యవలసిన పెళ్ళికి వరుణ్ణి వరకట్నాన్ని ఎక్కడినుంచి ఎలా తేవడమా అని. మగపిల్లల తండ్రులు ఏ సంబంధమయితే ఎక్కువ కిడుతుందా అని లెక్కలు వేసుకుంటున్నారు. కొందరు నిన్నటివంక—గతంలోకి జారుకుంటూంటే, కొందరు రేపటివంక ఆశగా ఆలోచిస్తున్నారు. వాళ్ళకి నేడు మాత్రం చేదుగానే ఉన్నటుంది.

కుర్రాళ్ళు ముగ్గురూ రోడ్డుమీద జనాలని చూపులతో జల్లించేస్తున్నారు. అందాలను అందమైన అమ్మాయిని ఏరుకునే ప్రయత్నంలో.

మ్యాట్నీ వొదిలి-మొదటాట మొదలుపెట్టని (మధ్య) వేళ. సాయంత్రం వీడ్కోలు తీసుకుంటూంది. రావలసిన రాత్రి ఇప్పుడిప్పుడే దీపాలతో షోకు చేసుకుంటూంది. నడుస్తున్నట్లు నటిస్తున్న కుర్రాళ్ల ఏకత్వంలో భిన్నత్వం రుజువు చేస్తున్నట్లుగా ఒకడు కుయ్యిమన్నాడు. మరొకడు రంకె వేశాడు. మూడోవాడు ఓండ్ర పెట్టాడు. భావ ప్రకటనకు—ఏ జీవి ఖాందానిది కుక్క కుయ్యిమంటే ఆ బోతు రంకె వేస్తుంది. అడ్డగాడిద ఓండ్ర పెడుతుంది. ముగ్గురి రోమియోల అంత ఉత్సాహానికి కారణం ఓ చిన్నది పుట్టిన రోజో ఏమో కొత్త బట్టలు-కొత్త ఫ్యాషన్లో ధరించింది. చిన్న వయసుది కనక చిద్విలాసంగానూ సినిమాకి వెళ్తున్నది కనుక ఉత్సాహంగానూ రోడ్డు కనుక ధైర్యంగానూ నడుస్తోంది. ఆ అందమైన జడలమ్మాయికింకా తెలీదు జనారణ్యమని.

ముగ్గురూ వెంటపడ్డారు. నోళ్ళు వాల్యూమ్ కంట్రోల్ చెడిన చవుకబారు రేడియోలయిపోయాయి అలవాటుగా.

"శ్రీదేవి"

"జయసుధ"

"ఆ పిరుదులు...అచ్చం జయమాలినే"

ఆమె చలించలేదు. వెనుదిరిగి చూడనయినా లేదు.

"దేవీ మౌనమా.. శ్రీదేవీ మౌనమా..."

"అరకురాణి గుండె తలపు తట్టుచున్నది"

"జాంపండురో...జమాంగిరా"

సినిగొంతు తప్ప సొంతగొంతు మిగల్లేదు వారికి ఆ పాటలు వినీవినీ. క్లాసులెగ్గొట్టి సినిమాలు చూసే ఆ అల్ప జీవులకి అందాన్నైనా సరే సిని కంఠంలో పోసుకుంటే తప్ప రుచి తెలియదు. వాళ్ళ జీవితం తెలుగు సినిమాకి మించి ఎదగలేదు దయనీయంగా.

చీకటికీ-వెలుగుకీ మధ్యలాటి అవస్థ

జోరీగల రొదలా వీరిగోల "నెమలికి నేర్పిన అడుగులివి..."

"పూటలో దారం...సందులో బేరం"

జనం నడుస్తున్నారు పట్టించుకోకుండా తమని కాదుగనక. మరొకరి కోసం చూస్తూ రోమియోల బృందలో రాయెవరు విసురుతారు? ఇవి ఆ రోజులే అయితే యిన్ని మానభంగాలూ అత్యాచారాలూ ఎలా జరుగుతాయ్?

అమ్మాయి వినిపించుకోకుండా నడుస్తోంది. వీళ్ళ వెకిలి మాటలంటే గొడ్డుమీద గోకి బాగుందేమో ఆమెకు లేదు. అరిచే కుక్కలు కరవ్వులే అనే ధీమాయో

"వాటి గూపులలో ఎవరైనా చేతల్లో చూపడమే చేతనైనతనం. వాడే హీరో"

"నువ్వు హీరోవికా"

"తప్పకుండా ఆ అమ్మాయి పిరుదు గిల్లి... బుగ్గ కొరికి..."

"నీ తరంకాదు"

"పందెం"

"మాప్పయ్యేసి రేపచ్చేసుకుందాం మాట తిక్కుండా"

"రైట్"

"రైట్"

"గుడ్ లక్ రమేష్. గుడ్ లక్ హీరో. నువ్వు చెప్పింది చేస్తే ముష్టి ముప్పయి పోయినా ఆనందంగా చూస్తాం. ఎంజాయ్ చేస్తాం"

"చెప్పింది చేస్తా"..."చేసి చూపిస్తా" "చూపి మురిపిస్తా" "హీరో నంబర్ వన్" ఆవేశంతో పాడేస్తూ ఉరుకుతూ ముందుకి దూసుకు వెళ్ళాడు రమేష్.

అమ్మాయికీ అతనికి మధ్య కొండ గజాల దూరమే ఉంది. "వన్...టు...త్రీ" వెనుక నుంచి మిత్రుల ఉత్సాహం

అమ్మాయి కెవ్వుమన్న కేక...

వెనుదిరిగేంతలో...

రమేష్ ఆమె ముఖాన్ని చేతిలోకి తీసుకొని...

అరిచిందామె "...య్యాం!"

క్షణంలో సగంలో...ఒకే కేలో అంతా జరిగి

**నిన్నటి బట్టలతో నిన్నటి అమ్మాయే! రమేష్ ఇంకా రానందుకు విసుక్కుంటూ ఊరికే ఉండిపోవడం దేనికని ఆ అమ్మాయిని అనుసరిస్తూ 'ఒక రాతిరి....ఒక పోకిరి' 'బుగ్గ గిల్లగానే సరిపోయిందా' ఆమె వెనుదిరిగింది.**

పోయింది.

"సెభాష్ హీరో...ఎక్సలెంట్. గెలుపు హీరోదే" రోడ్డు మీద దీపాలింకా వెలగడం లేదు. షాపుల్లో వెలుగుతున్నాయి వెలగడం ప్రారంభిస్తున్నాయి

అమ్మాయి షాక్ నుంచి తేరుకుని త్వరత్వరగా నడవసాగింది. రమేష్ సంధించి వదిన బాణంలా ముందుకి...ముందుకి దూసుకుపోతున్నాడు.

రోడ్డు-అమ్మాయిమీద సానుభూతయినా చూపలేదు పైకి కొంతరం గుడ్డను కట్టుకుని రోడ్డు మీదకు వొచ్చినందుకు విసుర్లు దారు చాలా సేపటివరకూ తమ హీరో కోసం చూసి చూసి విసుగెత్తి "రేపు కలుద్దాంలే నీ వొంతు పందెం తీసుకురా" అని ఒకరికొకరు చెప్పుకుని స్నేహితులిద్దరూ కూడా విడిపోయారు

* * *

సరిగ్గా నిన్నటివేళే
నిన్నటి స్థలమే
నిన్నటి టలలో నిన్నటి అమ్మాయే!

రమేష్ ఇంకా రానందుకు విసుక్కుంటూ ఊరికే ఉండిపోవడం దేనికని ఆ అమ్మాయిని అనుసరిస్తూ "ఒక రాతిరి...ఒక పోకిరి"

"బుగ్గ గిల్లగానే సరిపోయిందా"

ఆమె వెనుదిరిగింది.

షిళ్...మగవాళ్ల గుండెలు అదిరిపోయాయి

"మీరు రమేష్ స్నేహితులే అనుకుంటాను"

ఎంత స్వీట్ టోన్ అనుకున్నారిద్దరూ

"నిన్న అతనితో వచ్చినవాళ్లు..."

"మేమే" అన్నారాశగా ఇద్దరూ ఒక్కసారే.

"ఈ ఉత్తరం మీకోసమే అనుకుంటాను" అంటూ ఉత్తరం ఇచ్చి మరుక్షణం మాయమయిపోయిందామె. జనంలోకి

"మనవాడు హీరోయేకాదు ఫ్రెండూనూ ఇందులో మనకి మంచి ఆఫరుంటుంది చూడు. గుండె లైనోకొచ్చేసుంటుంది. తొందరగా ఉత్తరం చదవరా పనవాడు మనలనెక్కడికెన్ని గంటలకి రమ్మన్నాడో" తొందరచేశాడు.

అతను ఉత్తరం తెరిచాడు.

"ఫ్రెండ్స్"

నిన్న నేను పందెంలో చాలా ఘోరంగా ఓడిపోయాను నేను చేసిన పాపానికి నిష్కృతి లేదు సపందానికి నాకు నేనే ముఖం చూపుకోలేనంత ఘోరమైన నేరం చేశాను నేను చేసిన దాగణానికి ఆత్మహత్య కూడా అతి తక్కువ శిక్షే కాని...అంతకంటే సరయిన శిక్ష మరేమీ స్ఫురించలేదు నాకు అందుకే రాత్రంతా ఆలోచించి బాధపడి నరకం అనుభవించి ఇలాగ విముక్తుడనౌతున్నాను

పందెంలో మీరిద్దరూ కలసి ఓడిపోయింది ముష్టియిరూపాయలే. నేను నా జీవితాన్నే ఓడిపోయాను. ఇటువంటి పందాల్లో ఎవరికీ గెలుపు మిగలదు

నిన్న మనం టీజ్ చేసింది—

నేను హీరోనై చిరుదుగిల్లి బుగ్గ గిల్లింది—

ఎవరినో కాదు

స్వంత చెల్లెలినే పుట్టినరోజుకి కొత్త మోడల్‌లో కుట్టించుకున్న ఆ కొత్తబట్టలు...చీకటి వెలుగుల దోబూచులు...ఆమె అటు తిరిగి నడుస్తూండడం...

కారణాలేమయితేనే...నేను చేసింది—నన్ను నేనే క్షమించుకోలేని తప్పే

ఇదే మీకు చెప్పాలనిపించింది—ఫ్రెండ్స్‌గా. శెలవ్ -రమేష్"

ఉత్తరం పూర్తి చేసిన ఇద్దరూ రాతి విగ్రహాల్లా మిగిలిపోయారు *

